వర్ధమాన దేశాల డిమాండ్.. సంపన్న దేశాల తిరస్కరణ

ఇంటర్నేషనల్ కో-ఆపరేటివ్ అలయన్స్ గ్లోబల్ కో-ఆపరేటివ్ కాన్ఫరెన్స్

- న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ (ఐసీఏ) గ్లోబల్ కోఆపరేటివ్ సదస్సును నవంబర్ 25న ప్రధాని మోదీ ప్రారంభించారు.
- అంతర్జాతీయ సహకార కూటమి 130 సంవత్సరాల చరిత్రలో గ్లోబల్ కోఆపరేటివ్ కాన్ఫరెన్స్, జనరల్ అసెంబ్లీ భారత దేశంలో జరగటం ఇదే మొదటిసారి.
- నవంబర్ 30 వరకు మొత్తం ఆరు రోజుల పాటు జరిగిన ఈ సదస్సుకు ప్రపంచ వ్యాప్తంగా 100 దేశాల నుంచి 200 మంది వక్తలు, 3000 మంది ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025

- ఐక్యరాజ్యసమితి 2025 అంతర్జాతీయ సహకార సంవత్సరంగా ప్రకటించింది. ఈ సందర్భంగా మోదీ అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 స్మారక స్టాంపును విడుదల చేశారు.
- **సదస్సు థీమ్ :** సహకార సంఘాలు అందరికీ శ్రేయస్సును అందిస్తాయి. సహకార్ సే సమృద్ధి అనే భారత ప్రభుత్వ దార్శనికతకు అనుగుణంగా దీన్ని ఎంచుకున్నారు.

ICA గ్లోబల్ కోఆపరేటివ్ కాన్ఫరెన్స్ ప్రధాన ఉద్దేశం

- అందరికీ సామూహిక, శాంతియుత, సుసంపన్నమైన భవిష్యత్తును సృష్టించడంలో సహకార సంఘాల పాత్రను తెలియజేయడం.
- సభ్యుల ప్రయోజనాలను నెరవేర్చటమే లక్ష్యంగా పనిచేసే ప్రజాస్వామిక సంస్థ సహకార సంఘం. యాజమాన్యం, నియంత్రణ, నిర్వహణ బాధ్యత సభ్యులదే. సభ్యుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అవసరాలు, ఆకాంక్షలను నెరవేర్చడం.
- సహకారాన్ని ప్రోత్సహించడం: విభిన్న రంగాలు, అంశాల్లో సహకార సంఘాల మధ్య సహకారాన్ని మెరుగుపర్చడం ద్వారా ప్రపంచ సహకార ఉద్యమాన్ని బలపరచడం.
- కోఆపరేటివ్ మోడల్‌కు మద్దతు ఇవ్వడం: లాభం కంటే ప్రజలు, సమాజాలపై దృష్టి పెట్టే కోఆపరేటివ్ మోడల్ ప్రయోజనాలను ప్రపంచవ్యాప్తంగా తెలుసుకోవడం, ఈ విధానానికి మద్దతు ఇచ్చే విధానాలను ప్రోత్సహించడం.
- ముఖ్యమైన సమస్యలపై చర్చించడం: ప్రపంచ స్థాయిలో తలెత్తుతున్న సమస్యలు, ఉదాహరణకు వాతావరణ మార్పులు, ఆర్థిక అసమానతలు, సామాజిక సమ్మిళిత తత్వం గురించి చర్చించి, ఈ సమస్యలకు సహకార సంఘాలు ఎలా సమర్థవంతమైన పరిష్కారాలను అందించగలవో పరిశీలించడం.
- సహకార ఉద్యమాన్ని బలోపేతం చేయడం: కోఆపరేటివ్ నాయకులు, సంస్థలు, సభ్యులు స్థిరమైన అభివృద్ధిని అందించేందుకు ప్రేరణ ఇవ్వడం.

కరెంట్ అఫైర్స్

సహకార సంఘాల పాత్ర

- ప్రపంచవ్యాప్తంగా దేశాల మధ్య, ఒక దేశంలో ప్రజల మధ్య ఆర్థిక అసమానతలను తగ్గించటానికి సహకార వ్యవస్థ ఉపయోగపడుతుంది.
- నెదర్లాండ్స్‌లో సహకార సంఘాలకు స్వేచ్ఛ ఎక్కువ. అధికారుల జోక్యం ఉండదు.
- ఫ్రాన్స్‌లో 2008లో ఆర్థిక మాంద్యం దెబ్బకు వాణిజ్య బ్యాంకులు నిలవలేక సహకార బ్యాంకుల్లో విలీనమయ్యాయి.
- అమెరికాలోనూ కమ్యూనిటీ బ్యాంకులు బలంగా ఉన్నాయి.
- జర్మనీలో రైతులకు సహకార బ్యాంకులు ఎక్కువ రుణాలిస్తున్నాయి.
- న్యూజిలాండ్‌లో డెయిరీ రంగంలో సహకార సంఘాలు రాజ్యమేలుతున్నాయి.
- లాటిన్ అమెరికాలో ఇటీవల కోఆపరేటర్లు బలపడుతూ కొత్త సిద్ధాంతాలు ప్రతిపాదిస్తున్నారు.

దేశంలో సహకార సంఘాల పరిస్థితి

- భారతీయ ఆర్థిక రంగంలో సహకార వ్యవస్థ వాటా 43%గా ఉంది.
- రైతులు, గ్రామీణ చేతివృత్తిదారులు, బలహీన వర్గాలు ఈ సహకార వ్యవస్థలో భాగస్వాములు.
- గత 75 సంవత్సరాలుగా 29 కోట్ల మంది సభ్యులు తమ ఖర్చులు తగ్గించుకొని రూ.40,689 కోట్ల మూలధనంతో సుమారు 9 లక్షల సహకార సంఘాలను స్థాపించి రూ. లక్షల కోట్ల సహకార ఆర్థిక సౌధాన్ని నిర్మించారు.

ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్

- ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ 1895లో స్థాపించబడింది.
- ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న దాదాపు మూడు మిలియన్ల సహకార సంస్థలను ఏకం చేస్తుంది, వాటి తరపున ప్రాతినిధ్యం వహిస్తుంది, సేవలు అందిస్తుంది.
- దీనిలో ఒక బిలియన్ కంటే ఎక్కువ సహకార సంఘాలు సభ్యులుగా ఉన్నాయి.
- ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ (ICA) గ్లోబల్ కోఆపరేటివ్ కాన్ఫరెన్స్ అనేది ఇంటర్నేషనల్ కోఆపరేటివ్ అలయన్స్ (ICA) ద్వారా నిర్వహించబడుతుంది.
- ఇది ప్రపంచవ్యాప్తంగా సహకార ఉద్యమాన్ని ప్రోత్సహించేందుకు కాలక్రమేణా వివిధ ప్రపంచ వ్యాప్తంగా సదస్సులు, సమావేశాలను నిర్వహిస్తుంది.

వాతావరణ పరిరక్షణ నిధి తిరస్కరణ

- వాతావరణ మార్పుల విషపూరిత ప్రభావాలను ఎదుర్కొనేందుకు క్లైమేట్ జస్టిస్ కింద 1000 బిలియన్ డాలర్ల పర్యావరణ పరిరక్షణ నిధిని ఇవ్వాలన్న వర్ధమాన దేశాల డిమాండ్‌ను సంపన్న దేశాలు తిరస్కరించడంతో కాప్-29 సదస్సు చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది.
- ప్రతిష్టంభన తొలగించేందుకు ఈ నిధిని 100 బిలియన్ డాలర్ల నుంచి 300 బిలియన్ల డాలర్లకు పెంచేందుకు యూరోపియన్ యూనియన్, అమెరికా, ఇతర అభివృద్ధి చెందిన దేశాలు చేసిన ప్రతిపాదన పట్ల వర్ధమాన దేశాలు వ్యతిరేకత తెలిపాయి. ఇది సీబీడీఆర్, ఈక్విటీ సుత్రానికి విరుద్ధంగా ఉందని భారత్‌తో పాటు మిగతా వర్ధమాన దేశాలు పేర్కొన్నాయి.
- దీనిపై అంగీకారం కుదరకపోవడంతో కాప్ 29 సదస్సు నవంబర్ 22తో ముగియాల్సి ఉండగా వచ్చే దశాబ్ద కాలానికి పర్యావరణ పరిరక్షణ నిధి ఏర్పాటుపై ఒక అంగీకారానికి వచ్చేందుకు ప్రయత్నించాలని, ఏకాభిప్రాయంతో ఒప్పందాన్ని ఆమోదించాలని భావించి సదస్సును పొడిగించారు.

సమస్య

- వర్ధమాన దేశాలు వాతావరణ మార్పులకు కారణమయ్యే కర్బన ఉద్గారాలను, విషపూరిత కాలుష్యాలను తగ్గించేందుకు క్లైమేట్ జస్టిస్ కింద సంపన్న దేశాలు ఏడాదికి 100 బిలియన్ డాలర్ల (83 లక్షల కోట్లు) చొప్పున 2020వరకు పర్యావరణ పరిరక్షణ నిధిని వర్ధమాన దేశాలకు అందించేందుకు కాప్-15 సదస్సు (2009)లో సంపన్న దేశాలకు, పేద దేశాలకు మధ్య ఒప్పందం కుదిరింది. 2025తో ఈ ఒప్పంద గడువు కాలపరిమితి ముగుస్తుంది. అయితే, అంతకంతకూ పెరుగుతున్న వాతావరణ సంక్షోభ పరిస్థితుల మధ్య ఈ నిధులు సరిపోకపోవడంతో వర్తమాన పరిస్థితులకు, అవసరాలకు తగ్గట్టు 1000 బిలియన్ డాలర్లు ఇవ్వాలని వర్ధమాన దేశాలు డిమాండ్ చేయగా సంపన్న దేశాలు తిరస్కరించాయి.

75వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

- రాజ్యాంగ సభ 1949, నవంబర్ 26న రాజ్యాంగాన్ని ఆమోదించగా.. 1950, జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది.
- భారత రాజ్యాంగ దినోత్సవం 1950 నుంచి జరుపుకోవడం లేదు.. దేశ ప్రజల్లో రాజ్యాంగ విలువల పట్ల అవగాహనను పెంపొందించడానికి సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఏటా నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేది.
- ఈ దినోత్సవాన్ని 2015లో భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా రాజ్యాంగ దినోత్సవం లేదా సంవిధాన్ దివస్‌గా ఏటా నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి నేటికి 75 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక వెబ్‌సైట్ : https://constitution75.com ను కేంద్రప్రభుత్వం ప్రారంభించింది. అందులో రాజ్యాంగ పరిషత్ చర్చలు, నివేదికలు అందుబాటులో ఉంటాయి.
- అదేవిధంగా నవంబర్ 26న నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో సంస్కృతం, మైథిలి భాషల్లో రాజ్యాంగం ప్రతులతో పాటు ఒక స్మారక నాణేన్ని, ఒక స్టాంపును విడుదల చేశారు.
- రాజ్యాంగంలోని చిత్రాలకు అంకితం చేసిన ఒక బుక్‌లెట్‌తో పాటు 'మేకింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ ఎ గ్లింప్స్' (Making of the Constitution A Glimpse), 'మేకింగ్ ఆఫ్ ది కాన్‌స్టిట్యూషన్ అండ్ ఇట్స్ గ్లోరీ' (Making of the Constitution and its Glory) అనే రెండు గ్రంథాలను కూడా ఆవిష్కరించారు.
- '448 ఆర్టికల్స్, 12 షెడ్యూళ్లు, 25 భాగాలతో మన రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగంగా అవతరించింది. మారుతున్న దేశ సామాజిక, రాజకీయ, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సవరించుకునే వెసులుబాటు ఉంది. ఇప్పటివరకు 106 సవరణలు జరిగాయి.

దినోత్సవం ప్రాముఖ్యత

- భారత రాజ్యాంగంలో న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం పొందుపరచబడ్డాయి. దేశంలోని ప్రతి పౌరునికి రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించేలా రాజ్యాంగ దినోత్సవం నిర్వహించబడుతుంది.
- ప్రజాస్వామ్యం, జాతీయ సమైక్యత సూత్రాలను పటిష్టం చేస్తూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్, రాజ్యాంగ పరిషత్ చేసిన కృషిని స్మరించుకునేందుకు ఉపయోగపడుతుంది.
- పౌరులు తమ పౌర బాధ్యతలను, రాజ్యాంగం అందించిన హక్కులను గుర్తు చేస్తుంది.

మల్లవరపు బాలలత
సివిల్స్ ఫ్యాకల్టీ
సీఎస్‌జీ ఐఏఎస్ అకాడమీ,
హైదరాబాద్

జాతీయ పాల దినోత్సవం

- శ్వేత విప్లవ పితామహుడు డాక్టర్ వర్గీస్ కురియన్ జయంతి (నవంబర్ 26)నే ఏటా జాతీయ పాల దినోత్సవంగా నిర్వహిస్తారు.

ముఖ్యాంశాలు

- ఈ దినోత్సవం సందర్భంగా దేశంలో పశుసంవర్ధక, పాడి పరిశ్రమ రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి మూడు కేటగిరీల్లో జాతీయ గోపాల్ రత్న అవార్డు ప్రదానం చేయబడతాయి.
- దేశవాళీ పశువులు లేదా గేదె జాతుల పెంపకంలో ఉత్తమ పాడి రైతు ఉత్తమ కృత్రిమ గర్భధారణ టెక్నీషియన్ (ఏఐటీ) విభాగం
- బెస్ట్ డెయిరీ కోఆపరేటివ్ సొసైటీ లేదా మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ/ డెయిరీ ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్
- జాతీయ గోపాల్ రత్న అవార్డు దేశంలోనే పశుసంవర్ధక, పాడి పరిశ్రమ రంగంలో అత్యున్నత పురస్కారం.

వర్గీస్ కురియన్ : కేరళలో జన్మించిన వర్గీస్ కురియన్ సహకార డెయిరీ అభివృద్ధి కోసం గుజరాత్ ఆనంద్‌లో ఒక విజయవంతమైన మోడల్‌ను స్థాపించారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే అతిపెద్ద పాల ఉత్పత్తి దేశంగా నిలిపారు. భారత ప్రభుత్వం ఆయన్ను పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ పురస్కారాలతో గౌరవించింది. 1965లో రామన్ మెగసెసే అవార్డు కూడా అందుకున్నారు.

- వర్గీస్ కురియన్ ఆనంద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ మేనేజ్‌మెంట్ (ఐఆర్‌ఎంఎ) అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. ఆయన్ను 'భారతదేశ మిల్క్‌మ్యాన్' అని పిలుచుకుంటారు.

విద్య, ఉద్యోగ సమాచారం

దివ్యాంగజన్‌లో...

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ లోకోమోటార్ డిజేబిలిటీ (దివ్యాంగజన్)లో కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 63
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, అకౌంటెంట్, నర్స్, స్పెషల్ ఎడ్యుకేటర్, యాక్టివిటీ టీచర్, లెక్చరర్, క్లర్క్ తదితరాలు
- **దరఖాస్తు,** చివరితేదీ తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు
- **వెబ్‌సైట్:** https://nild.nic.in

నేషనల్ హైవేస్‌లో...

నేషనల్ హైవేస్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 19
- **పోస్టులు:** సీవోవో-టెక్నికల్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, సీనియర్ మేనేజర్ తదితరాలు
- **దరఖాస్తు:** వెబ్‌సైట్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 31
- **వెబ్‌సైట్:** https://nhlml.org

కొచ్చిన్ షిప్‌యార్డ్‌లో...

కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో ఈటీ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 44
- **పోస్టులు:** ఎగ్జిక్యూటివ్ ట్రెయినీ (ఈటీ)
- **విభాగాలు:** మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, హెచ్ఆర్, ఫైనాన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జనవరి 6
- **వెబ్‌సైట్:** www.cochinshipyard.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, తెలంగాణ చరిత్ర కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

'జూరన్' జీవిత చరిత్రను రచించినవారు ఎవరు ?

టెట్ ప్రత్యేకం
సోషల్ స్టడీస్

డిసెంబర్ 6 తరువాయి

59. శ్రీకృష్ణదేవరాయల పాలనా కాలం?
1) 1489 – 1520
2) 1500 – 1526
3) 1509 – 1529
4) 1505 – 1530

60. కులీకుతుబ్ షా గోల్కొండ రాజ్యాన్ని స్థాపించిన సంవత్సరం?
1) 1512 2) 1526
3) 1532 4) 1543

61. శ్రీకృష్ణదేవరాయలు రాసిన గ్రంథం?
1) మనుచరిత్ర 2) శ్రీకాళహస్తీశ్వర
3) నృత్యరత్నావళి 4) ఆముక్తమాల్యద

62. చివరి గోల్కొండ పాలకుడు?
1) అబ్దుల్లా కుతుబ్‌షా
2) ఇబ్రహీం కుతుబ్ షా
3) అబుల్ హసన్‌తానీషా
4) జంషీద్ కులీ

63. కింది వాటిలో మహ్మద్ కులీకుతుబ్ షా నిర్మాణం కానిది?
1) పురానాపూల్ వంతెన
2) చార్మినార్
3) జామా మసీద్
4) హైదరాబాద్ నగరం

64. కింది వాటిలో ముల్కీభిరాముడిగా పేరు గాంచింది?
1) కులీకుతబ్ షా
2) ఇబ్రహీం కుతుబ్ షా
3) మహ్మద్ కులీ కుతుబ్ షా
4) అబుల్ హసన్ తానీషా

65. హయత్ భక్షీ బేగం పేరుమీద ఏర్పడింది.
1) హుస్సేన్ సాగర్
2) ఉస్మాన్ సాగర్
3) మసాబ్ ట్యాంక్
4) హయత్ సాగర్

66. కంచర్ల గోపన్నను జైలులో పెట్టిన గోల్కొండ సుల్తాన్?
1) అబ్దుల్లా కుతుబ్
2) మహ్మద్ కులీ కుతుబ్ షా
3) అబుల్ హసన్ తానీషా
4) కులీకుతుబ్ షా

67. హుస్సేన్ సాగర్ ఎవరి కాలంలో నిర్మించబడింది?
1) సుల్తాన్ ఇబ్రహీం కుతుబ్ షా
2) అబ్దుల్లా కుతుబ్ షా
3) అబుల్ హసన్ తానీషా
4) జంషీద్ కులీ

68. దక్కన్ ఉర్దూ భాష ఎవరి కాలంలో గ్రాంథిక భాష హోదా పొందింది?
1) ఇబ్రహీం కులీ కుతుబ్ షా
2) అబుల్ హసన్ తానీషా
3) మహ్మద్ కులీ కుతుబ్ షా
4) మహ్మద్ కుతుబ్ షా

69. హుస్సేన్ సాగర్ నిర్మించిన సంవత్సరం?
1) 1558 2) 1560
3) 1562 4) 1564

70. స్వాతంత్ర్య దినోత్సవం రోజు భారత ప్రధాని జాతిని ఉద్దేశించి ఎక్కడి నుంచి ప్రసంగిస్తారు?
1) కుతుబ్ మినార్ 2) ఎర్రకోట
3) పార్లమెంట్ భవన్
4) రాష్ట్రపతి భవన్

71. మొఘలుల అధికారాన్ని ధిక్కరించిన రాజపుత్రులు?
1) రణతంభోర్ పాలకులు
2) చిత్తోడ్ పాలకులు
3) మార్వార్ పాలకులు
4) అంబర్ పాలకులు

72. సర్వాయి పాపన్న ఏ మొఘల్ చక్రవర్తి సమకాలీనుడు?
1) బాబర్ 2) అక్బర్
3) షాజహాన్ 4) ఔరంగజేబు

73. అసఫియా గ్రంథాలయాన్ని నిర్మించింది?
1) మీర్ ఉస్మాన్ అలీఖాన్
2) సిరాజ్ ఉద్దౌలా
3) మీర్ మహబూబ్ అలీఖాన్
4) నిజాం ఉల్ ముల్క్

74. 1908లో మూసీనది వరదలు వచ్చినప్పుడు సహాయ కార్యక్రమాలు చేపట్టిన నిజాం?
1) మహబూబ్ అలీఖాన్
2) మీర్ ఉస్మాన్ అలీఖాన్
3) అఫ్జల్ ఉద్దౌలా
4) నాసిర్ ఉద్దౌలా

75. ఔరంగజేబు మొఘల్ సామ్రాజ్యంలో విలీనం చేసిన దక్కన్ రాజ్యాలు?
1) బీజాపూర్ 2) గోల్కొండ
3) అహ్మద్ నగర్ 4) 1, 2

76. రాజపుత్ర స్త్రీలకు జన్మించిన మొఘల్ యువరాజులు ?
1) జహంగీర్ 2) అక్బర్
3) షాజహాన్ 4) 1, 3

77. షాజహాన్ తల్లి?
1) శంబర్ రాకుమార్తె
2) మేవాడ్ రాణి
3) జోధ్‌పూర్ యువరాణి
4) జైసల్మేర్ రాకుమార్తె

78. అక్బర్ నామా గ్రంథ రచయిత?
1) తులసీదాస్ 2) అబుల్ ఫజల్
3) అమీర్ ఖుస్రూ 4) అక్బర్

79. స్వతంత్ర మరాఠా రాజ్యాన్ని స్థాపించింది?
1) గోవింద్ సింగ్
2) బాలాజీ విశ్వనాథ్
3) శివాజీ 4) శంబాజీ

80. అసఫ్‌జాహీ వంశపాలనను హైదరాబాద్‌లో స్థాపించింది?
1) నాజర్ జంగ్ 2) నిజాం అలీ
3) సలాబత్ జంగ్ 4) చిన్‌కిలిచ్ ఖాన్

81. 1764లో ఫ్రెంచ్ వారు ఓడించిన భారతీయ పాలకుడు?
1) హైదరాబాద్ నిజాం
2) మరాఠి పీష్వా
3) ఆర్కాట్ నవాబు
4) మైసూర్ సుల్తాన్

82. 1857 తిరుగుబాటు కాలంలో హైదరాబాద్‌లోని బ్రిటిష్ రెసిడెన్సీ ముట్టడించింది?
1) రావు సాహెబ్
2) తురేబాజ్ ఖాన్
3) వీర్ సాహెబ్
4) నానాసాహెబ్

83. స్వదేశీ రాజుల ఆస్థానంలో ఉంటూ వారిని నియంత్రించే అధికారి?
1) గవర్నర్ 2) వైస్రాయ్
3) రెసిడెంట్ 4) చీఫ్ కమిషనర్

84. తూర్పు ఇండియా కంపెనీకి రాయల్ చార్టర్ ద్వారా వ్యాపార గుత్తాధిపత్యం ఇచ్చిన ఇంగ్లండ్ పాలకుడు?
1) మొదటి జేమ్స్ 2) విక్టోరియా రాణి
3) రెండో జేమ్స్ 4) ఎలిజబెత్ రాణి

85. మద్రాసు ప్రాంత ఉత్తర సర్కార్ జిల్లాలను ఆంగ్లేయులకు ఇచ్చింది?
1) హైదరాబాద్ నిజాం
2) ఆర్కాట్ రాజు
3) విజయనగర వాసులు
4) గోల్కొండ సుల్తాన్‌లు

86. చివరి మొఘల్ చక్రవర్తి?
1) రెండో షా ఆలం
2) బహదూర్ షా జాఫర్
3) రెండో అక్బర్ 4) అహ్మద్ షా -2

87. 1857 తిరుగుబాటు తర్వాత భారతీయులకు పలు హామీలు ప్రకటన జారీ చేసిన ఇంగ్లండ్ రాణి?
1) ఎలిజబెత్ 2) విక్టోరియా
3) క్యాథరిన్ 4) అలెగ్జాండ్రియా

88. రాష్ట్రకూటులు ఎవరికి సామంతులు?
1) చోళులు 2) చాళుక్యులు
3) గుప్తులు 4) పల్లవులు

89. పుట్టుకతో క్షత్రియులు కానివారు రాజ్యపాలనను చేపట్టేటప్పుడు చేసే సంస్కారం?
1) హిరణ్యగర్భ 2) అశ్వమేధ
3) రాజసూయ 4) వాజపేయి

90. కితాబ్ ఉల్ హింద్ అనే అరబిక్ గ్రంథాన్ని రచించింది?
1) అల్‌బెరూనీ 2) మహ్మద్ గవాన్
3) ఫిరదౌసి 4) అమీర్ ఖుస్రూ

91. కింది పాలకులు వారు పరిపాలన చేసిన ప్రాంతాలకు సంబంధించి తప్పుగా ఉన్న జతను గుర్తించండి.
1) గంగులు – ఒరిస్సా
2) చేర – కేరళ
3) రాష్ట్రకూటులు – తమిళనాడు
4) పాండ్యులు – తమిళనాడు

92. కాకతీయుల రాజధాని హనుమకొండ నుంచి ఓరుగల్లుకు మార్చిన రాజు?
1) గణపతి దేవుడు
2) రుద్రమదేవి
3) రుద్రదేవుడు
4) ప్రతాపరుద్రుడు

93. విజయనగర సామ్రాజ్యంలో సామాన్య ప్రజలు ఎన్నో భాగంలో నివశిస్తారు?
1) మొదటి భాగం 2) రెండో భాగం
3) మూడో భాగం 4) నాలుగో భాగం

94. పర్షియాలో హుమాయూన్‌కు సహకరించిన రాజు?
1) సఫావిద్ షా 2) హరూన్
3) కాశీం 4) అల్‌బెరూనీ

95. సుల్హా-హి-కుల్ విధానాన్ని ప్రవేశపెట్టింది?
1) బాబర్ 2) అక్బర్
3) షాజహాన్ 4) హుమాయూన్

96. బీఆర్ అంబేద్కర్ జీవిత కాలం?
1) 1881 – 1959
2) 1891 – 1956
3) 1899 – 1961
4) 1888 – 1951

97. కింది వాటిలో బీఆర్ అంబేద్కర్ నిర్వహించిన పదవి?
1) రాజ్యాంగ సభ అధ్యక్షులు
2) రాజ్యాంగ ముసాయిదా కమిటీ అధ్యక్షులు
3) రాజ్యాంగ పరిషత్ ఉపాధ్యక్షుడు
4) రాజ్యాంగ సభ సలహాదారుడు

98. స్వతంత్ర భారతదేశ మొదటి న్యాయశాఖ మంత్రి?
1) బీఆర్ అంబేద్కర్
2) జాన్ మథాయ్
3) బాబూ జగజ్జీవన్‌రామ్
4) హీరాలాల్ జే కానియా

99. అంబేద్కర్ 9 సంవత్సరాల వయస్సులో 1901లో అతడిని బండి ఎక్కించుకోడానికి అక్కడి వారు నిరాకరించడానికి కారణం?
1) అంబేద్కర్ వద్ద డబ్బులేకపోవడం
2) బండిలో ఖాళీ లేకపోవడం
3) అంబేద్కర్ మహర్ కులానికి చెందినవాడు అవడం
4) అంబేద్కర్‌కు అక్కడి భాష తెలియకపోవడం

100. జూరన్ అనే జీవిత చరిత్రను రచించినవారు?
1) ఓం నరేశ్ వాల్మీకి
2) ఓం ప్రకాశ్ వాల్మీకి
3) ఓం సురేశ్ వాల్మీకి
4) ఓం మహేశ్ వాల్మీకి

101. దేశంలో కుల వ్యవస్థ ఎవరికాలంలో ఏర్పడింది?
1) వేటగాళ్ల సమాజంలో
2) వేదకాల సమాజంలో
3) శిలాయుగ సమాజంలో
4) తొలి గుణరాజ్యాల కాలంలో

102. మధ్యాహ్నం భోజన పథకాన్ని మొదట ప్రారంభించిన రాష్ట్రం?
1) కర్ణాటక 2) తమిళనాడు
3) ఆంధ్రప్రదేశ్ 4) కేరళ

103. మధ్యాహ్న భోజన పథకాన్ని అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 6 నెలల్లోపు ప్రవేశపెట్టాలని సుప్రీంకోర్టు ఆదేశించిన సంవత్సరం?
1) 2000 2) 2001
3) 2002 4) 2003

104. రాష్ట్రాల్లో ఎగువసభకు ఉన్న పేరు?
1) విధాన సభ 2) శాసన పరిషత్
3) శాసన సభ 4) శాసన మండలి

105. తెలంగాణ రాష్ట్ర శాసనసభలో సభ్యుల సంఖ్య?
1) 115 2) 117
3) 119 4) 121

106. శాసనసభ సంవత్సరానికి కనీసం ఎన్ని సార్లు సమావేశమవుతుంది?
1) నాలుగు సార్లు 2) మూడు సార్లు
3) రెండుసార్లు 4) ఒకసారి

107. శాసనసభ కాల పరిమితికి సంబంధించి సరైన వాక్యం?
1. రాష్ట్ర శాసనసభ కాలపరిమితి 5 సంవత్సరాలు
2. శాసనసభ కాలపరిమితి కంటే ముందే గవర్నర్ రద్దు చేయవచ్చు
3. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో శాసనసభ కాలపరిమితి సంవత్సర కాలం పార్లమెంట్ పెంచవచ్చు
1) 1, 2, 3 2) 1, 3
3) 1, 2 4) 2, 3

108. శాసన మండలి సభ్యుడిని ఏ విధంగా వ్యవహరించారు?
1) ఎమ్మెల్యే 2) ఎమ్మెల్సీ
3) ఎంపీటీసీ 4) ఎంపీ

109. తెలంగాణ రాష్ట్రంలో ఒక్కో శాసనసభ నియోజకవర్గంలో సగటున ఉన్న ఓటర్ల సంఖ్య?
1) 1.3 లక్షలు 2) 1.5 లక్షలు
3) 1.7 లక్షలు 4) 2.0 లక్షలు

110. శాసనసభ సభ్యులు పోటీ చేయడానికి కావాల్సిన కనీస వయస్సు?
1) 21 సంవత్సరాలు
2) 25 సంవత్సరాలు
3) 30 సంవత్సరాలు
4) 35 సంవత్సరాలు

111. సంకీర్ణ ప్రభుత్వం అంటే?
1) శాసనసభలో పూర్తి మెజారిటీ సాధించిన పార్టీ చేసిన ప్రభుత్వం
2) రెండు మూడు పార్టీలు కలిసి ఏర్పాటు చేసే ప్రభుత్వం
3) సుదీర్ఘకాలం అధికారంలో కొనసాగుతున్న ప్రభుత్వం
4) దేశంలో తక్కువ మతాలకు ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వం

112. శాసనసభ అధ్యక్షుడుగా వ్యవహరించేవారు?
1) స్పీకర్ 2) ముఖ్యమంత్రి
3) గవర్నర్
4) శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి

సమాధానాలు

64-2	65-3	66-3	67-1
68-3	69-3	70-2	71-2
72-4	73-3	74-1	75-4
76-4	77-3	78-2	79-3
80-4	81-3	82-2	83-3
84-4	85-1	86-2	87-2
88-2	89-1	90-1	91-3
92-3	93-4	94-1	95-2
96-2	97-2	98-1	99-3
100-2	101-2	103-2	104-4
105-3	106-3	107-1	108-2
109-3	110-2	111-2	112-1

ఆంజనేయులు
ఫ్యాకల్టీ,ఏకేఆర్ స్టడీ సర్కిల్